వైఎస్ఆర్ పార్కు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని వైఎస్ఆర్ పార్కు సుందరీకరణ పనులను మున్సిపల్ ఛైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయంతో పార్కు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్లు పిల్లి శ్రీనివాస్, మరిశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ ఏఇ కెవివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న ఛైర్పర్సన్ దుర్గారాణి

జాయింట్ అకౌంట్‌తోనే 'దీవెన'

- విద్యా, వసతి దీవెన పొందాలంటే.. జాయింట్ అకౌంట్ తప్పనిసరి
- కొత్త నిబంధన విధించిన ప్రభుత్వం
- బ్యాంకుల చుట్టూ విద్యార్థులు, తల్లుల ప్రదక్షిణ
- మరో రెండు రోజుల గడువుతో ఆందోళన



బ్యాంకులో ఖాతా తెరవడానికి వేచివున్న జనం

ప్రజాశక్తి-రాజోలు

పాఠశాల స్థాయి నుంచి ఎంతో కష్టపడి చదువుకున్న తర్వాత ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు ఏదో విధంగా ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయి. ఇంటర్మీడియట్ తర్వాత ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యకు సంబంధించిన కోర్సుల్లో చేరిన వారికి 'విద్యా దీవెన' పథకం ద్వారా బోధన రుసుములను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంది. 'వసతి దీవెన' పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేల చొప్పున జమ చేస్తున్నారు. ఈ రెండు పథకాలను ఇప్పుడు పొందాలంటే విద్యార్థులు, వారి తల్లులతో బ్యాంకుల్లో సంయుక్త ఖాతా తెరవాలని నిబంధనను సర్కారు తాజాగా విధించింది. విద్యార్థి, తల్లి సంయుక్త ఖాతాలో మాత్రమే రుసుము జమ చేస్తామని ప్రభుత్వం నిబంధన విధించడంతో సదరు ఖాతాను తెరవడం కోసం బ్యాంకులవైపు పరుగులు తీస్తున్నారు. దీంతో జిల్లాలోని పలు బ్యాంకులు విద్యార్థులు, తల్లులతో కిటకిటలాడుతున్నాయి. కొత్తగా సంయుక్త ఖాతాలు తెరిచిన తర్వాత బ్యాంకు పాస్ పుస్తకాన్ని అప్‌డేట్ చేయించుకోవడానికి, నవ శకం పోర్టల్లో కొత్త ఖాతా వివరాల నమోదుకు ఈనెల 24 వరకు గడువు విధించారు. ఇప్పటిలోగా ఈ ప్రక్రియలన్నీ పూర్తి చేసుకున్న వారికి మాత్రమే 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన నాల్గో విడత విద్యా దీవెనకు సంబంధించిన బోధన రుసుము జమవుతుంది.

కొత్తఖాతా తెరవడానికి ఇబ్బందులు ఎన్నో..

కొత్తగా ఖాతా తెరవడానికి బ్యాంకులు అనేక నిబంధనలు పెడుతున్నాయి. ఇప్పటికే విద్యార్థికి ఖాతా ఉంటే అందులో తల్లి పేరును చేర్చే వీలు కల్పించినప్పటికీ ఆ ఖాతాకు ఇంటర్నెట్ బ్యాంకింగ్, డెబిట్‌కార్డు సదుపాయాలు ఉండకూడదన్న నిబంధన విధించాయి. ఈ ఖాతా ప్రభుత్వానికి అవసరమైన డాక్యుమెంట్ల కోసం రూ.200 నుంచి రూ.500 ఖర్చు అవుతోందని పలువురు వాపోతున్నారు. ఇలాంటి నిబంధనలు పెట్టడం వల్ల తాము తరగతులను కోల్పోవాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంయుక్త ఖాతాలను తెరవడం కోసం పలు రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 17,534 విద్యార్థులు ఉండగా వీరిలో 4వేల మంది మాత్రమే జాయింట్ అకౌంట్లు తీసుకున్నారన్నారు. మిగిలిన 13,534 మంది విద్యార్థులు ఇంకా ఖాతాలను తెరవలేదని మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. అంటే కనీసం 25శాతం విద్యార్థులు కూడా అకౌంట్ ఓపెన్ చేయలేదు. కొత్త ఖాతాలను తెరవడానికి అనేక నిబంధనలను విధించడంతో ఇప్పటికే విద్యార్థికి ఖాతా ఉంటే అందులో తల్లి పేరును కూడా చేర్చే వీలు కల్పించినప్పటికీ సదరు ఖాతాకు ఇంటర్నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డు సదుపాయాలు ఉండకూడదనే నిబంధన విధించింది. గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద విద్యార్థులకు సంబంధించిన బోధన రుసుములను ఆయా కళాశాలలకు ప్రభుత్వమే నేరుగా చెల్లించేది. ఆ తర్వాత తల్లుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో బ్యాంకు నుంచి డ్రా చేసి కళాశాలలకు అందజేస్తున్నారు. ఈ విధానం ఇబ్బందికరంగా ఉండటంతో పాత విధానమే మేలని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

సొంత గ్రామాలకు రాక..

ఖాతా తెరిచినవారికే విద్యాదీవెన

సంయుక్త ఖాతాలు తెరుచుకోవడం కోసం దూర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు తమ సొంత గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. ఒకవైపు కళాశాలల్లో రోజువారీ జరిగే తరగతులకు హాజరు కావాల్సి ఉండటంతోపాటు వివిధ రకాల ప్రాజెక్టు వర్కులను చేయాల్సి ఉంటోంది. వీటన్నిటినీ పక్కనపెట్టి సొంత ఊళ్లకు ఆగమేఘాల మీద వెళ్లాల్సి వస్తోందంటూ విద్యార్థులు వాపోతున్నారు. ప్రయాణం నిమిత్తం సొమ్ము ఖర్చవుతుండటంతో ఆర్థిక భారాన్ని కూడా తల్లిదండ్రులు మోయాల్సి వస్తోంది. 2023-24 సంవత్సరానికి సంబంధించి నాల్గో విడత విద్యాదీవెన సొమ్ము జాయింట్ ఖాతా తెరిచినవారికే జమవుతుంది. దీంతో విద్యార్థులు దూరప్రాంతాల నుంచి కాలేజీలను సైతం వదిలిపెట్టి ఉమ్మడి ఖాతా తెరవడానికి సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. ఈ పథకాన్ని కుదించడానికే ఇలాంటి నిబంధనలు పెట్టారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

నిర్ణీత గడువులోగా అర్జీలు పరిష్కరించాలి



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అయినవిల్లి

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం లో ప్రజల నుంచి వచ్చే సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం అయినవిల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి 'జగనన్నకు చెబుదాం' (స్పందన) కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు తో గ్రామీణ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది అని ఫిర్యాదుదారులు రెండోసారి రావాల్సిన అవసరం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. 75 ఫిర్యాదులు అందాయని వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జెసి శ్రీధర్ నూపుర్ అజయ్ కుమార్, ఆర్‌డిఒ ఎం.ముక్కంటి, డిఎల్‌డిఒ ప్రభాకర్, మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపిడిఒ వెంకట చార్యులు మండల అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు భూ పట్టాల పంపిణీ



పట్టాలు అందజేస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండల తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ పరిధిలో 119 మంది లంక భూములు సాగు చేసు కుంటున్న వారికి అయిదేళ్ల సాగు పరిమితి గల లీజుపట్టాలు 35 ఎకరాలు విస్తీర్ధాననిరి సంబంధించి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ పంపిణీ చేశారు. బోడసకుర్రు గ్రామం నందు పలు అభివృద్ధి కార్యక్రమా లను మంత్రి పినిపే విశ్వరూప్ ప్రారంభించారు బుధవారం బోడసకుర్రు గ్రామంలో ఎంపీ లార్డ్స్ నిధులైన రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్లను ఆయన ప్రారంభించారు అనంతరం ఒఎన్జిసి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులైన రూ.28.24 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఓవర్హెడ్ ట్యాంకును మంత్రి ప్రారంభించారు. తదుపరి వేదాంత లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులైన రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మంత్రి ప్రారంభించారు. అల్లవరం మండల తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ పరిధిలో 119 మంది లంక భూములు సాగు చేసు కుంటున్న వారికి ఐదు సంవత్సరాల సాగు పరిమితి గల లీజుపట్టాలు 35 ఎకరాలు విస్తీర్ణం కు సంబంధించి మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి లంక భూములు లీజుదారుల ఇబ్బందులను పరిగణన లో తీసుకొని అయిదేళ్ల కు లీజు ప్రాతిపదికన ఆయా భూము లపై అన్ని రకాల హక్కులు ఉండే విధంగా పట్టాలు జారీ చేయడం సంతోషదాయకమని అన్నారు. లంక భూములపై సాగుదారులకు అందరు రైతులు మాదిరిగానే రుణ పరపతి సౌలభ్యం ఉంటుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా నిధులు కూడా అందుతాయన్నారు. స్థానిక ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మేలుకోరి పలు పథకాల ద్వారా లబ్ధిని చేకూర్చి ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. అసైన్ భూములు లంక భూములు పై సర్వ హక్కులు కల్పించడం హర్షణీయమని తెలిపారు. అన్ని రంగాల సర్వతోముఖాభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందించి భరోసాగా నిలుస్తుందన్నారు. ఎంఎల్‌ఇస బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ఆయా రంగాల్లో అభివద్ధికి ఎంతగానో పాటుపడుతుందన్నారు. సామాజిక న్యాయం, ఆర్థిక సాయం వంటి అంశాలలో పురోగతి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఐ.శేషగిరి రావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కె.గౌతమి, సర్పంచ్ ఆర్.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని మెర్లపాలెం జెడ్‌పి హైస్కూల్లో ఎనిమిదవ తరగతి విద్యార్థినిఅభ్యసిస్తున్న చింతల అనూష రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ బుధవారం తెలిపారు. విద్యార్థి అనూష ఇటీవల కాకినాడ డి ఎస్ ఏ మైదానంలో జరిగిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. విశాఖలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరఫున ఆడనున్నట్లు హెచ్‌ఎం తెలిపారు. విద్యార్థిని అనూషను సర్పంచ్ మెర్ల రాము, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ పువ్వుల లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.



కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో టిడిపి శ్రేణులు

టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.

కొత్తపేట బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మండలంలో కొత్తపేట గ్రామంలో క్లస్టర్ 6 బూత్ నెం.146, 142, 143లో టిడిపి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రెసిడెంట్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కరరావు, బూత్ ఇంచార్జికన్వీనర్లు వాసంశెట్టి సత్యనారాయణ. ముత్యాల సుబ్బారాయుడు, చోడాపినెడి బాబు, కొత్తపెల్లి సూరిబాబు, ఆనాల చక్రం, కందేరి సత్యనారాయణ, బొరుసు సత్యనారాయణ సీతారామరాజు, కాకినాడ సిద్ధు పాల్గొన్నారు. **మండపేట** మండలంలోని మారేడువాక గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివద్ధి శూన్యమన్నారు. టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ప్రజలకు కోసం అమలుచేసే సంక్షేమ పథకాలను వివరిస్తూ పర్యటించారు. గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఇలాగైతే వచ్చే ఎన్నికల్లో మనకు 'అది' పోయినట్లేనాసార్..!!!

వచ్చే నెలాఖరుకు నాట్లు పూర్తికి చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు

ప్రజాశక్తి-అంబాజీపేట

సాగునీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని డిసెంబర్ నెలాఖరు నాటికి రబీనాట్లు పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు సూచించారు. అంబాజీపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్‌జెవి.రామ్మోహనరావు అధ్యక్షతన పి.గన్నవరం సబ్ డివిజన్ పరిధిలో పి.గన్నవరం మామిడికుదురు, అంబాజీపేట, మండలాల విఎఎ, విహెచ్‌ఎలకు ప్రత్యామ్నాయ పంటలు మరియు ముందస్తు రబీ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు డిసెంబర్ నెలాఖరు లోగా వెదజల్లు పద్ధతి ద్వారా నాట్లు పూర్తి అయితే వచ్చేనెలాఖరుకు కోతకు వస్తుందన్నారు. గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి కాలువ చివరి భూములలో ఆరుతడి పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సిహెచ్‌డి. విజయకుమార్, కళ్యాణ్ సూర్య కుమార్, బి. మదుల, ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.భవాని, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం భీమనపల్లి-2 రైతు భరోసా కేంద్రంలో బుధవారం సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి జి.కుమార్ బాబు ముందస్తు దాళ్వా వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.120 రోజుల దాళ్వా పంట కాలంలో వరి రకాలు ఎంటియు 1121(శ్రీధృతి), ఎంటియు 1156 (తరంగిణి) రకాలను డిసెంబర్ మొదటి వారంలోపు నారుమడులు వేసుకోవాలన్నారు. మార్చి 31 లోపు పంట పోతకు వచ్చేలా రైతులు ముందస్తు దాళ్వా వరి సాగుకు సిద్ధం కావాలని సూచించారు. రైతులు రాయపురెడ్డి నాగు,నాగులపల్లి సూర్యనారాయణ,చీకట్ల భైరవ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఆలమూరు

అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ అధికార యంత్రాంగం పర్యవేక్షణతో పాటుగా ప్రజా ప్రతినిధుల ప్రొటోకాల్ తప్పనిసరిగా పాటించాలని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన ఎంపిడిఒ కె.జాన్ లింకన్ ఆధ్వర్యంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న, చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరించారు. వీటిలో పలు అంశాలపై ప్రతిపక్ష నేతగా పినపల్ల సర్పంచ్ సంగీత ప్రశ్నించారు. అలాగే ప్రతి రహదారికి మరమ్మతులు చేయడం లేదని వెంటనే మొదలు పెట్టాలని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. మిగిలిన విషయాలపై సాదాసీదాగా సమావేశం పూర్తి చేశారు. చివర్లో వార్షిక సంవత్సరానికి బడ్జెట్ను ప్రవేశపెట్టారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులుసభ్యులు తోరాటి సీతామహాలక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ వై.నాగేశ్వరరావు, తహశీల్దార్ ఐపి.శెట్టి, మండల పరిషత్తు ఎఒ రామ స్వరూప్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిప్పర్లతో తప్పని అవస్థలు

ఇష్టారాజ్యంగా రాకపోకలు



గ్రావెల్ పై బరకం కప్పకుండా వెళ్తున్న టిప్పర్

ప్రజాశక్తి-మండపేట

మండపేట, రాజానగరం మండలాల్లోని కేశవరం, ద్వారపూడి తదితర గ్రామాల నుంచి రెడ్ గ్రావెల్ తరలించుకు వెళుతున్న టిప్పర్లతో తీవ్రఅవస్థలు పడుతున్నామని ఆయా గ్రామాల ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. టిప్పర్ డ్రైవర్లు కనీస నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గ్రావెల్ మోసికెళ్లే లారీలపై ప్లాస్టిక్ బరకం కప్పకపోవడంతో ఆ గ్రావెల్ లారీ నుంచి కింద పడుతున్నాయని చెబుతున్నారు. లారీల టిప్పర్ లారీల నుంచి మట్టి పడి బురదగా మారిన రోడ్డు వచ్చే వాహనచోదకులపై మట్టి పెళ్లలు పడుతుండటంతో వేగంగా నడుపుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రోడ్డుపై పడుతున్న తడి మట్టి వల్ల రోడ్డంతా బురదగా మారి ద్విచక్రవాహనాలు జారిపోతున్నాయని చెబుతున్నారు. అంతేకాకుండా రోడ్డు అంత దుమ్ము, ధూళి మయంగా మారుతుండటం ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. అధికారులు తక్షణం స్పందించి గ్రావెల్ తరలించే టిప్పర్లు కనీస నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గుత్తెనదీవిలో కొత్త సబ్ స్టేషన్ 33కెవి లైన్ నిర్మిస్తున్నందున గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఎదుర్లంక, మురమళ్ల, కొమరగిరి గ్రామాల్లో ఆక్వా చెరువులకు, గహాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహరించాలని ఆయన కోరారు.

మాధవీదేవి సేవలు అభినందనీయం



సీనియర్ సివిల్‌జడ్జి కె.మాధవీదేవిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవీదేవి సేవలు అభినందనీయమని జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్ అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవీదేవి బదిలీ అయిన సందర్భంగా స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ మాట్లాడుతూ 26 నెలలు న్యాయమూర్తిగా పనిచేసిన ఆమె బార్ అండ్ బెంచ్ మధ్య సహృద్భావాన్ని నెలకొల్పారని అన్నారు. నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ కె.మాధవీదేవి న్యాయపరమైన అంశాలపై, విచారణలు, తీర్పులివ్వడమే కాకుండా, సామాజిక దృష్టితోఅనేక సమస్యలు పరిష్కరించారని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ కార్యవర్గం మాధవీదేవికి దుశ్శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి సన్మానించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సత్యవాణి, చిన్నం వీరెడ్డి, పిల్లా పద్మ, వివిఆర్.సుబ్రహ్మణ్యం, వి.గోపాల రావు, బినయ్ బాబు, ఆర్‌విజి.మణిబాబు, అల్లం గనిరాజు, శాస్త్రి, దొమ్మలపాటి సత్య నారా యణ, ఐ.గంగాధర్, కెవివి.సత్యనారా యణ, జాన్ రత్నం తదితర న్యాయ వాదులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జిగా దీపా దైవకృప




దీపా దైవ కృప

ప్రజాశక్తి-ఆలమూరు

స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న దీపా దైవ కృప సీనియర్ సివిల్ జడ్జిగా ఉద్యోగోన్నతి పొం దారు. ఆమె పెద్దాపురం కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆమె ఈ ఏడాది మహిళల సమస్యలపై ఎయు ద్వారా గౌరవ డాక్టరేట్‌ను స్వీకరించారు. ఈమె పనిచేసిన కాలం లో అనేక కేసుల ను సమర్ధ వంతంగా పరిష్కరించి అందరి మన్ననలు అందు కున్నారు. ఉద్యోగోన్నతి పొందిన దైవ కృప కు బుధవారం కోర్టు సిబ్బంది, బార్ అసో సియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

వేధింపులపై 'జగనన్నకు చెబుదాం'లో ఫిర్యాదు



చిరిగిన పుస్తకాలను చూపుతున్న దృశ్యం,(ఇన్‌సెట్)లో విద్యార్థి ప్రజ్ఞాస్

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ద్రాక్షారామంలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో తన కుమారుడిని వేధింపులకు గురి చేస్తున్నాంటూ మద్రి భాగ్యలక్ష్మి 'జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది. వివరాలు ఇవి.. కొమరగిరి గ్రామానికి చెందిన మద్రి భాగ్యలక్ష్మి కుమారుడు ప్రజ్ఞాస్ గురుకుల పాఠశాల్లో టెన్త్ చదువుతున్నాడు. విద్యార్థికి జుట్టు ఎక్కువగా ఉందంటూ ఉపాధ్యా యులు దాన్ని తొలగించడంతోపాటు గడ్డం కూడా బలవంతంగా గీయించారు. మీసాలు, గడ్డం రాని తన కుమారునికి గడ్డం గీయించడంతో స్కిన్ ఎలర్జీ వచ్చిం దని, అదేవిధంగా విద్యార్థి పుస్తకాలను రోజుకు కొన్నింటిని చింపి వేస్తున్నారని విద్యార్థి తల్లి ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరింది. ఈ ఫిర్యాదు పై జిల్లా కోఆర్డినేటర్ ఎపిఎస్‌డబ్ల్యూఆర్‌ఇఎస్ కార్యాలయానికి పంపించారని సిఎం కార్యాలయం నుంచి వర్తమానం అందినట్లు భాగ్యలక్ష్మి తెలిపారు. దీనిపై విద్యార్థి ప్రజ్ఞాస్ ను వివరణ కోరగా తనా క్లాసురూమ్‌లో లేనప్పుడు రోజూ కొన్ని పుస్తకాలు చొప్పున సుమారు ఆరు పుస్తకాలు చింపివేశారన్నా డు. సిసి ఫుటేజ్ దొరక్కుండా కెమెరాలు పైకి తిప్పి వేశారని ప్రజ్ఞాస్ తెలిపారు. దీనిపై ఇంఛార్జ్ ప్రిన్సిపల్ శంకర్‌ను, ఇతర ఉపాధ్యా యులను వివరణ కోరగా పుస్తకాలు చింపివేయడం తమ దృష్టికి వచ్చిందన్నా రు. దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్య లు తీసుకుంటామన్నారు. గడ్డం గీయించడం అనేది అనుకోకుండా జరిగిన సంఘటనని అన్నారు. జుట్టు కత్తిరింపుకు విద్యార్థులే రూ.50 చొప్పున చెల్లిస్తున్నారని గురుకుల పాఠశాల్లో ఎవరూ దీనికి డబ్బులు వసూలు చేయడం లేదన్నారు.



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయం రూ.96 లక్షలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. మందేశ్వర స్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి, పొడగట్లపల్లి ఉప్పలపాటి జానకీయమ్మ అన్నదాన సత్రం ఇఒ ఎం.రాధాకృష్ణ, పలివెల ఉమా కొప్పేశ్వర స్వామి దేవస్థానం ఇఒ ఎన్‌వియన్‌ఎస్ వి..ప్రసాద్‌రాజు పర్యవేక్షణలో 34 రోజులకు వెంకన్న హుండీని లెక్కించారు. రూ.96,67,078 నగదు, 38 గ్రాముల బంగారం, 538 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ, శివాలయం హుండీ ఆదాయం రూ.2,50,987 సమకూరింది. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఇఒ సత్యనారాయణ రాజు, సర్ప ంచ్ పోచిరాజు బాబురావు, ఎంపిటిసి సభ్యులు వీరరాఘవులు, ధర్మకర్తలు శనగల సత్యనారాయణ, మన్యం భాను తదితరులు పాల్గొన్నారు

మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

విశాఖ ఫిషింగ్ హార్బర్లో మత్స్యకారుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని నియోజకవర్గ బిసి సేన అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫిషింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదం జరిగి 44 ఫిషింగ్ బోట్లు కాలి బూడిదవడం బాధాకరమన్నారు. ఒక్కో బోట్‌పై 25 నుంచి 30 కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం ముందు ఈ సంఘటన జరగడం బాధాకరమన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం ఆదుకోవాలని ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి -మండపేట

అర్హులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపియేనని పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా బుధ వారం స్థానిక 14వ సచివాలయంలో 29, 30 వార్డుల ప్రజలకు నాలుగున్నరేళ్లలో వివిధ పథకాల ద్వారా రూ.30.64కోట్లతో చేకూరిన లబ్ధిని చూపే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం రాజారత్న సెంటర్‌లో వైసిపి పతాకం ఆవిష్కరించారు.

నేరాలు ఘోరాలు

బావమరిదిపై దాడి చేసిన బావపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

తన అక్క కాపురం విషయంలో పెద్దల సమక్షంలో మాట్లాడుతుండగా ఆగ్రహంతో కర్రతో బావమరిదిపై దాడికి దిగిన బావపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ బివై.కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు పేరవరం గ్రామానికి చెందిన కోట వీరబాబుకి, తాడేపల్లిగూడెంకు చెందిన ఎలిసెంటి నరసన్నకు మూడేళ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమారుడు ఉన్నాడు. ఇటీవల భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో ఈనెల 21న పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. పెద్దలు మాట్లాడుతుండగా నరసన్న దురుసుగా ప్రవర్తించి తన బావమరిది వెంకటేశ్వరరావును కర్రతో కొట్టి గాయపరిచాడు. దుర్భాషలాడుతూ పెద్దలను సైతం బెదిరించాడు. గాయపడిన వెంకటేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచార మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు

అదృశ్యమైన వ్యక్తి కోసం గాలింపు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అదృశ్యమైన ర్యాలి గ్రామానికి చెందిన వనచర్ల చిన్నబూరయ్య ఆచూకీ కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈనెల 16న సాయంత్రం బహిర్భూమికి వెళ్లి బూరయ్య తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆయన భార్య జవ్వాలమ్మ పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు ఎస్ఐ బివై.కిరణ్‌కుమార్ కేసు నమోదు చేశారు. ఎక్కడికైనా వెళ్లాడా, లేదా ప్రమాదవశాత్తూ గోదావరిలో పడిపోయాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ర్యాలీ పరిసర ప్రాంతాల్లో, గోదావరి కాలువల వెంబడి గాలింపు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారి తూర్పుగానుగూడెంలో వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గండేపల్లికి చెందిన దంపుపడాల శ్రీను జిఎస్ఎల్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కుమార్తెకు బైకుపై మంగళవారం రాత్రి భోజనం తీసుకెళ్తున్నాడు. ఐఎస్‌టిఎస్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల సమీపానికి వచ్చే సరికి ఎదురుగా వెళ్తున్న బల్ల రిక్షాను వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శ్రీను తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతన్ని 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందాడు. రిక్షా కార్మికుడు గాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక శతాబ్ది పార్కు వద్ద గల విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతులు కారణంగా ఈనెల 23వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ తెలిపారు. పట్టణ పరిధిలోని సత్తిరెడ్డి పేట, దర్గా పేట, భాస్కర్ కాలనీ, బంగారమ్మ గుడి వీధి, వీరయ్యమ్మ పేట, ఆర్‌బి.పట్నం రోడ్డు, నువ్వుల గుంట వీధి, పాత ఆసుపత్రి వీధి, మంగళవారపు పేట, గౌరీ కోనేరు కాలనీ, అంకయ్యపేట, సుబ్బయ్య పేట, శివాలయం వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.



లక్షదీపార్చనలో సర్పంచ్ తదితరులు

భీమేశ్వరాలయంలో లక్ష దీపార్చాన

ప్రజాశక్తి రామచంద్రపురం

కార్తీక మాసం సందర్భంగా హసన్‌బాదలోని భీమేశ్వరాలయంలో లక్ష దీపార్చన చేశారు. ఈ సందర్భంగా ఉండి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో వివిధ పూజలు, హోమాలు నిర్వహించారు. లక్ష ఒత్తులతో దీపాలు వెలిగించారు. అనంతరం తీర్థం ప్రసాదాలు అందజేశారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో బోడిపాలెం వంతెన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

బోడిపాలెం వంతెన శిథిలావస్థకు చేరింది. అయినప్పటికీ నిత్యం వందలాది లారీలు 40-50 టన్నుల మట్టి లోడ్‌తో దీనిగుండా ప్రయాణిస్తున్నాయం. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కపిలేశ్వరపురం మండలం లంక గ్రామాల సమీపంలో బోడిపాలెం వద్ద బ్రిటిష్ కాలంలో వంతెనను నిర్మించారు. అప్పటి నుంచి ఈ వంతనపై ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వంతెన శిథిలావస్థకు చేరడంతో పలుమార్లు స్థానికులు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వంతెన స్థానంలో నూతన వంతెనను నిర్మిస్తామని చెప్పడం తప్ప ఈ దిశగా అడుగులు వేసింది లేదు. కేదార్లంక, వీధివారి లంక, నారాయణలంక ప్రజలు ఏ చిన్న పనికి అయినా కొత్తపేట, రావులపాలెం, అమలాపురం వంటి ప్రాంతాలకు వెళ్తుంటారు. ఆయా ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ వంతెనే ఆధారం. ఈ వంతెన కాస్తా కూలి పోతే ఆయా గ్రామాలకు రాకపోకలు తెగిపోతాయి. అదే జరిగితే తమ పరిస్థితి ఏంటని ఆయా గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకముందే నూతన వంతెన పనులను చేపట్టాలని, అప్పటి వరకూ భారీ వాహనాలను నిలువరించాలని కోరుతున్నారు.

రైతులకు ఇచ్చే రుణ పరిమితుల ప్రతిపాదన

ప్రజాశక్తి - కాకినాడ

పెట్టుబడి, ఉత్పాదక వ్యయం, ఇన్‌పుట్ ధరల పెరుగుదల వంటి అంశాల ఆధారంగా 2024-25 సంవత్సరానికి జిల్లాలో వివిధ వ్యవసాయ, అనుబంధ రంగాల రైతులకు అందించే రుణ పరిమితులను జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ ప్రతిపాదించింది. బుధవారం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పాడి, మత్స్య కార్యకలాపాలు చేపట్టే రైతులకు ఉత్పాదక వ్యయం, రాబడులు ఆధారంగా బ్యాంకుల ద్వారా అందించగల రుణ పరిమితులను ఆయా శాఖల జిల్లా అధికారులు కమిటీకి వివరించారు. ఉత్పాదక వ్యయంలో కనీసం 60 శాతం పంట కాలిక రుణాలుగా అందించేందుకు ఆయా అంశాల కింద స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితులను కమిటీ నిర్ణయించింది. ఎకరాకు ప్రధాన పంట వరికి రూ.38 వేల నుంచి రూ.45 వేలు, మొక్కజొన్నకు రూ.28 వేల నుంచి రూ.42 వేలు, మిరపకు రూ.68 వేల నుంచి రూ.75 వేలు, పత్తికి రూ.40 నుంచి రూ.60 వేలు, అరటి రూ.75 వేల నుంచి రూ.85 వేలు, మామిడికి రూ.40 నుంచి రూ.45 వేలు, బొప్పాయికి రూ.72 నుంచి రూ.75 వేలు, ఆయిల్ పామ్‌కు రూ.65 వేలు, కురగాయ పంటలకు రూ.16 వేల నుంచి రూ.40 వేలు, ఉల్లికి రూ.45 వేల నుంచి రూ.51 వేలుగా రుణపరిమితి కమిటీ నిర్ణయించింది. అలాగే మల్బరీ, పట్టుపుళ్లకు రూ.85 వేల నుంచి రూ.95 వేలు, రొయ్యల సాగుకు రూ.5 లక్షల నుంచి రూ.5.50 లక్షలుగా నిర్ణయించింది. కమిటీ నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితుల ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీ ఆమోదానికి పంపాలని జిల్లా కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో డిసిసిబి సిఇఒ ఆర్‌వి.నరసింహా రావు, ఎల్‌డిఎం సిహెచ్‌ఎస్‌వి ప్రసాద్, నాబార్డ్ ఎల్‌డిఎం డాక్టర్ వై.సోమునాయుడు, వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి ఎస్.సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ జెడి పి.సత్యనారాయణ, పెద్దాపురం హార్టికల్చర్ అధికారిణి కె.సత్యశైలజ, ఎస్‌బిఐ డిప్యూటీ రీజనల్ హెడ్.నారాయణ, సిజిజిబి బిఎం బి.చంద్రశేఖర్, ఇతర బ్యాంకుల అధికారులు, డిసిసిబి అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా

యానాం వార్తలు

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి - యానాం

స్థానిక నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ప్రభుత్వ జిల్లా కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో హెచ్ఐవి - ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సర్జ్ వీరకుమార్, ఒటిలి దుర్గామహలక్ష్మి హెచ్ఐవి, ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎయిడ్స్ బారిన పడిన వారు తీసుకోవాల్సిన చికిత్సపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుందర్, జిల్లా యువజన అధికారి టి.గోపి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



దగ్ధమైన బోటును పరిశీలిస్తున్న ఎంఎల్ఎ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి

దగ్ధమైన బోటు పరిశీలన

ప్రజాశక్తి - యానాం

యానాం శివారు సావిత్రి నగర్ గ్రామానికి చెందిన కామాడి భైరవ స్వామి బోటును ఈ నెల 15 అర్ధరాత్రి గోదావరి ఒడ్డున గుర్తుతెలియని దుండగులు దగ్ధం చేశారు. దీన్ని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, ఆర్ఎఒ మునిస్వామి పరిశీలించారు. ఘటన జరిగి వారమైనా ఎందుకు చర్యలు తీసుకోలేదని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుడు కామాడి భైరవస్వామిని పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితుడికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారనాయకులు, పెద్దలు, యువకులు, ఎస్‌పి రఘునాయుగం, ఎస్ఐ నూకరాజు పాల్గొన్నారు.

నాణ్యతను మెరుగుపర్చేందుకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్రీయ ఉచ్ఛాతర్ శిక్షా అభియాన్ (రూసా)లో భాగంగా బోధన, అభ్యసనా ప్రక్రియల నాణ్యతను మెరుగుపర్చేందుకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా.భాస్కర్ తెలిపారు. జెఎన్‌టియుకె చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆయన బుధవారం పరిశీలించారు. విశ్వవిద్యాలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపకులపతి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాదరాజు, చీఫ్ ఇంజనీర్, రూసా కో-ఆర్డినేటర్, ప్రిన్సిపల్‌తో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం వసతి గృహాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యక్రమాలు చేపట్టడం, కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు, బోధనా, అభ్యసనా పద్ధతులను మరింత బలోపేతం చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో రూసా నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఉపకులపతి ప్రసాదరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో రూసా కో-ఆర్డినేటర్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్, గ్రీవెన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.స్వరూపారాణి, చీఫ్ ఇంజనీర్ ప్రొఫెసర్ వి.శ్రీనివాసులు, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్, చీఫ్ ఇంజనీర్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న భాస్కర్

సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి

ప్రజాశక్తి - కరప

సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలు లబ్ధి పొందుతున్నారని జడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి పి.శ్రీలక్ష్మీ సత్తిబాబు అన్నారు. మండలంలోని పాతర్లగడ్డ గ్రామంలో సర్పంచ్ ఏసుబాబు అధ్యక్షతన ఎపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం ఇఒపిఆర్‌డి ఎస్‌వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి బి.చంద్రకళ పి.సుధాకర్ నిర్వాహణలో జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని సిఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతా ఈశ్వరరావు, ఉప సర్పంచ్ పులుగు నారాయణ మూర్తి పాల్గొన్నారు.

బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - కాజులూరు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని వైసిపి అధ్యక్షులు గుబ్బల యేసు రాజు అన్నారు. బుధవారం మండల మండలంలోని మంజేరు గ్రామంలో గుంటూరు అప్పారావు ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో యేసు రాజు పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సిఎం జగన్ పని చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ సిఎం చేయని విధంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వనుము వెంకటసుబ్బారావు, ఎంపిపి మాత భారతి మురళి, మంజేరు, గొల్లపాలెం, తణుకువాడ సహకార సంఘ అధ్యక్షులు గండి కిషోర్, సత్తి శ్రీరామారెడ్డి, పితాని సుబ్రమణ్యం, కాజులూరు ఉపసర్పంచ్ దండంకి చిన్నారావు ఎంపిటిసి దడాల రమేష్, సర్పంచులు నెల్లి బ్రహ్మాజీ, నరాల సుబ్బరాజు, మాజీ సర్పంచ్ పోతురాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించండి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక 6 డివిజన్ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంక్షేమ పథకాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంతంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి నేరుగా బ్యాంకు ఖాతాల్లో సంక్షేమ పథకాల సొమ్మును జమ చేస్తోన్న ఏకైక సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఇటువంటి సిఎంను మరోసారి గెలిపించుకుంటే పేదల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, వైసిపి నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, స్థానిక నాయకులు తెలుగు రామకృష్ణ, జార్జి, సారధి, అంజిబాబు, రెడ్డి, నందకుమార్, తొంపల తాతారావు, సిగల మధు, బత్తిన రాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

అంగన్‌వాడీ కార్యకర్తలకు సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 8 నుంచి సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధపడుతున్న అంగన్‌వాడీలతో చర్చలు నిర్వహించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు తెలంగాణా కంటే రూ.1000 అదనంగా ఇస్తానని సిఎం హామీ ఇచ్చారని, నాలుగున్నరేళ్ల పాలన పూర్తియినా నేటికీ వారికి ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, కావున సిఎం ఇచ్చిన హామీ మేరకు వారికి జీతాలు పెంచడంతోపాటు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో వారు చేసే సమ్మెకు ప్రజలంతా సంపూర్ణంగా మద్దతు ఇస్తారని అన్నారు.

CHANGE OF NAME

I KADIMI AJAY, S/o. KADIMI APPA RAO, Door No. 1-111, Velchuru (V), Bobbili (Md), Visakhapatnam (Dist) 531061, Andhra Pradesh have changed my name from **KADIMI FEES BABU** (Old Name) to **KADIMI AJAY** (New Name). Hence after all my documents and correspondence will be continue with my new name **KADIMI AJAY.**

కార్యదర్శి ఏసుబాబుకు ఘన సత్కారం



సేసుబాబును సత్కరిస్తున్న అధికారుల, ఉద్యోగులు

ప్రజాశక్తి - కాకినాడ

గ్రేడ్-1 కమిషనర్‌గా పదోన్నతి పొందిన కాకినాడ నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం. ఏసుబాబును కార్పొరేషన్ అధికారులు బుధవారం ఘనంగా సత్కరించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సత్కార సభలో వివిధ విభాగాధిపతులు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ సమర్థవంతమైన సేవలతో గుమస్తా నుంచి అంచలంచెలుగా గ్రేడ్-1 కమిషనర్‌గా ఉద్యోగ ఉన్నతి పొందిన ఏసుబాబు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ మేనేజర్ కర్రి సత్యనారాయణ, లీగల్ అడ్వైజర్ డివిఎస్ఎన్ మూర్తి (మురళి) మాట్లాడుతూ క్రింది స్థాయి ఉద్యోగుల నుంచి అధికారుల వరకు అందర్నీ సమన్వయం చేసుకుంటూ ఏసుబాబు చేసిన సేవలే ఆయనను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, ఎసిపి నాగశాస్త్రులు, ఇఇలు వెంకటరావు, మాధవి, ఎఇ శిరీష్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

మహేశ్వరరావుకి జాతీయ పురస్కారం

ప్రజాశక్తి - కాకినాడ

ఒంటిమామిడిలో సాంప్రదాయ వైద్యం చేస్తున్న ఉపాధ్యాయుడు కెవికె.మహేశ్వర రావుకి 2022 సంవత్సరానికి పట్టాభి కళా పీఠం జాతీయ పురస్కారానికి ఎంపిక చేసింది. ఎముక విరిగితే పుత్తూరు, పచ్చకామెర్లు వస్తే వెల్ల, గాయం మానకపోతే తొండంగి మండలం ఒంటిమామిడి గ్రామంలో చేసే సాంప్రదాయ వైద్యం చేయించుకోవడానికి వెళుతుంటారు. గాయాలు, దెబ్బలు, తెగిన గాయాలు, కాలిన గాయాలు, షుగర్ పుండ్లు, గ్యాంగ్రీన్, మానవ మొండి పుండ్లు, పాముకాటు గాయాలు, వెరికోజ్ వెయిన్ గాయాలు, సెప్టిక్ గాయాలు తదితర గాయం ఏదైనా తన పూర్వీకులు, గురువుల నుండి నేర్చుకున్న వైద్యం చేస్తూ దానవాయిపేట జడ్‌పి ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కెవికె మహేశ్వరావు సేవలు అందిస్తున్నారు. వీళ్లు కాళ్లు కట్ చేయకుండా చేస్తున్న ఈ ప్రత్యేక వన సంజీవిని వైద్యానికి 2022 సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో ప్రతి ఏటా ఇస్తున్న పట్టాభి కళా పీఠం జాతీయ పురస్కారానికి మహేశ్వ రరావును ఎంపిక చేశారు. ఈ పురస్కారాన్ని నవంబర్ 24 తేదీన గుంటూరులో ప్రధానం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు మహేవ్వరరావును అభినందించారు.

డాక్యుమెంట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, విలస గ్రామ కాపురస్తులు చిల్లే వీరవేణి, W/o. (లేటు) సత్యనారాయణ గారికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ కనబడుటలేదు. **డాక్యుమెంట్ నెంబర్ 1141/2002,** సర్వే నెంబర్ 164/4ఇ గల 0.40 సెంట్లు భూమికి సంబంధించిన డాక్యుమెంటు అయినవిల్లి తహశీల్దార్ ఆఫీసుకు వెళ్ళుచుండగా సిరిపల్లి హైస్కూల్ సమీపంలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

చిల్లే వీరవేణి
విలస గ్రామం, అయినవిల్లి మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9849869240

మత్తు పదార్థాలు అమ్మితే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

గ్రామాల్లో నిషేధిత పదార్థాలైన గంజాయి, నాటు సారా వంటివి తయారు చేసినా, అమ్మినా చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట సిఐ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. మండలంలోని నరేంద్రపట్నంలో బుధవారం స్థానిక ఎస్ఐ నాగార్జునరాజు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ లక్ష్మణరావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎవరైనా సారా తయారు చేస్తున్నా, అమ్ముతున్నా, జుదాలను నిర్వహిస్తున్నా తమకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చినవారి వివరానలు గోప్యంగా ఉంచుతామన్నారు. వివాహాది శుభకార్యాలకు ఇల్లు విడిచి కుటుంబ సమేతంగా బయట ప్రాంతాలకు వెళ్లే వారు ముందుగా జగ్గంపేట స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామంలో స్థానికుల నుంచి ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు మొత్తం ఐదుగురితో పీస్ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. వీరు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామ పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

పెత్తనం అంతా పురుషులదే...

ఇళ్లకే పరిమితమవుతున్న మహిళా ప్రజాప్రతినిధులు

ప్రశ్నార్థకమవుతున్న మహిళా సాధికారత?

ప్రజాశక్తి-రామచంద్రపురం

మహిళలు వెనకబాటు తనం నుంచి బయటకు రావాలని వారికి స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం ఇవ్వాలని భారత రాజ్యాంగం 73వ సవరణ ద్వారా మహిళలకు సాధికారత కల్పించారు. 1970లో అమల్లోకి వచ్చిన మహిళా సాధికారత బిల్లు ద్వారా మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. మహిళా సాధికారత అంటే మహిళల శక్తి యుక్తులను బలోపేతం చేయడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, సమర్థులుగా తయారు చేయడం. అందులో భాగంగా వారందరికీ స్థానిక సంస్థలు, శాసనసభల్లోనూ రిజర్వేషన్లు కల్పించి, వారికి పరిపాలన పరమైన లక్షణాలతోపాటు నాయకత్వం వహించే అవకాశం కల్పించారు. అయితే మహిళా ప్రతినిధులు రిజర్వేషన్లు ప్రకారం ఎంపికైనప్పటికీ వారి పదవులను సైతం మగమహారాజులు అనుభవిస్తున్నారు. పంచాయతీల్లోనూ, మండల పరిషత్ సమావేశాల్లో మహిళా సర్పంచులు, మహిళా ఎంపిటిసి సభ్యులు ఉన్న ప్రాంతాల్లో వారి భర్తలు పెత్తనం చెలాయిస్తూ మహిళలకు పరిపాలనపరమైన అవకాశాలు లేకుండా చేస్తున్నారు. రామచంద్రపురం మండలంలో 20 ఎంపిటిసి స్థానాలకు 12 స్థానాల్లో మహిళలు గెలుపొందారు. ఎనిమిది మంది పురుష ఎంపిటిసి సభ్యులున్నారు. 25 మంది సర్పంచులకు 12 మంది పురుషులు కాగా, 13 మంది మహిళా సర్పంచులు ఉన్నారు. ఆయా పంచాయతీల వద్ద గ్రామసభలు, ఇతర సభలకు, మండల పరిషత్ సమావేశాలకు మహిళా ప్రజాప్రతినిధుల స్థానాల్లో వారి భర్తలు హాజరవుతూ పెత్తనం చలాయిస్తున్నారు. పరిపాలనా పరమైన నిర్ణయాలు సైతం వారే తీసుకుంటున్నారు.

దీంతో రాజ్యాంగం మహిళలు కల్పించిన మహిళా సాధికారత ప్రశ్నార్థకంగా మారింది. రాజకీయంగా మహిళలు రాణించాలనే లక్ష్యంగా రాజ్యాంగం పలు అవకాశాలు కల్పించింది. నిబంధన 14 ఒకటి, వివక్ష నిర్మూలించేందుకు నిబంధన15, సమాన అవకాశాలకు నిబంధన 16, గౌరవానికి భంగం కలగకుండా నిబంధన 51ఎ వంటి పలు రక్షణ చట్టాలను ఏర్పాటు చేసింది. ఇవేమీ సక్రమంగా అమలు కావట్లేదు. మహిళలకు కల్పించిన మహిళా సాధికారత సక్రమంగా అమలు చేయాలని మహిళలు రాజకీయ రంగాల్లోనూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భర్తల పెత్తనం తగ్గించాలని కోరుతున్నారు. మండల సమావేశాలు మహిళా ప్రతినిధులు స్వయంగా హాజరయ్యేలా చూడాలని పలువురుకోరుతున్నారు.



మండల పరిషత్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న ఓ ప్రజాప్రతినిధి భర్త

మహారాజె కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 94/2023, E.P. 64/2017 O.S. 263/2012

Between:
పిటీషనరు/ DHr:
శ్రీ విజయదుర్గ ఫైనాన్స్, నిడదవోలు
Vs
రెస్పాండెంట్లు/ JDrs:
1) గుంటూరు సామ్రాజ్యం
2) గుంటూరు సత్యనారాయణరెడ్డి
3) గుంటూరు శ్రీనివాసుల రెడ్డి
4) గుంటూరు తిరుమలరెడ్డి

To:
4వ రెస్పాండెంటు: గుంటూరు తిరుమలరెడ్డి, S/o. సత్యనారాయణరెడ్డి, ప్రైవేటు ఎంప్లాయి, కుమ్మర్ల వీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటిషనులో చనిపోయిన 1వ రెస్పాండెంటు స్థానే ఆమె వారసులుగా 4వ రెస్పాండెంటుకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను 4వ రెస్పాండెంటు నోటీసు తీసుకొని ఉండలేదు. కాబట్టి పై నెంబరు పిటిషనులో 4వ రెస్పాండెంటుకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట **ది. 12-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పిటిషను తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

ఎస్.సుబ్బారావు
కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
ది.22-11-23 సెల్:9492917811

<u>స్థిరాస్తి బహిరంగము వేలము ప్రకటన</u>

In the Court of the Addl. Junior Civil Judge, Peddapuram
E.P. 14/2022 in O.S. 219/2021

Between:
(1) Medindravu Balaji Babu
(2) Pasupuleti Prem Kumar
...D.Hr.s/ Plaintiffs
AND
Venna Vijaya Chakravarthi
...J.Dr./ Defendant

పై నంబరు అమలు గ్రంధములో వారంటు బాకీ వసూలు నిమిత్తము, జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ చూపిన స్థిరాస్తిని పైన తెలిపిన శ్రీ కోర్టు వారు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు, షరతులు మేరకు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ప్రాంగణములో **ది. 24-11-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** లగాయతు బహిరంగముగా వేలము వేయుదురు. కావలసినవారు కోర్టు వారి వద్దకు వచ్చి వేలము పాటలో పాల్గొని పాడుకొని ఆస్తిని క్రియము పొందవచ్చును. వివరములు కోర్టు వారి ఆఫీసులో లభించును. పాటలో హెచ్చు పాటదారు, గడువులోపున పాట సొమ్ము చెల్లించిన పిదప, గడువులోగా వేలము సర్టిఫికెట్ తీసుకొని, గడువులోగా ఆస్తి అప్పగింత పొందవలెను. క్లైము పిటిషనులు ఏదైననూ దాఖలయినచో, విచారణ అనంతరము సదరు క్లైము పిటిషన్‌పై తీర్పు ననుసరించి మరలా వేలపు చర్యలకు గాని లేదా వేలము సర్టిఫికెట్టు హెచ్చుపాటదారుకు జారీ చేయుటకు గాని, ఉత్తరువులు జారీ కాగలవు. వేలమును కొనసాగించుటకు, నిలుపుదల చేయుటకు శ్రీ కోర్టు వారికి హక్కులు గలవు.

<u>**Schedule for the Sale of Immoveable Property**</u>

E.G.Dt., Peddapuram Sub Division, Peddapuram Mandal, Peddapuram Sub-Registry, Peddapuram Municipality, Peddapuram Village, Zeroyiti dry, Survey Ward No.2, Block No.1, T.S. No. 5/1A, Ac. 3-40 cents full in which Ac. 1-13 1/3 cents in which Ac. 1-04 1/2 cents divided into house site plots vide approved layout plan L.P. 11/09/R, by the Regional Deputy Director of Town and Country Planning, Rajahmundry in which remaining 500 sq.yards of site bounded by:

EAST: No.3 Road.
SOUTH: No.4 Road. **WEST:** Plot No.6 site.
NORTH: Land of J.Lalitha.

The above bounded 500 sq.yards of site with usual ways, water sources, easement rights etc.,
Petitioner's Value: Rs. 5,00,000/-
Amin Value is Rs. 30,00,000/-
J.D.r Value not given

As per E.C.'s dt. 22-2-2022, issued by Sub-Registrar Office, Peddapuram there are no encumbrances over the schedule property.

D.V.S.S.RAMACHANDRA RAO
Advocate of D.Hrs
Peddapuram-533437, Cell: 9985691536